17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 14 జనవరి 2024 పేజీలు : 8

## జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి,13):

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఆనందాల సంక్రాంతి రోజున ప్రజలు చేపట్టే కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని కోరుతూ... ప్రజలు సంక్రాంతి పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ వేళ తెలుగు లోగిళ్లు అలనాటి అనుభూతులకు వేదికలుగా మారుతాయని ప్రతి ఒక్కరు తమ తమ ఇళ్ళకు పండగ సమయానికి చేరుకొని సందడిగా మారుతాయని తెలిపారు. మిగతా 2లో

# భోగ భాగ్యాలతో భోగి పండుగ

- భగ అనే పదం నుంచి భోగి
- పడ్డ కష్టాలను భోగి మంటల రూపంలో అగ్ని దేవుడికి సమర్పించడం
- ఇంట్లోని పాత వస్తువులను భోగి మంటల్లో వేయడం ఆనవాయితీ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి, 13) : సంక్రాంతి పండుగ ముందు రోజు జరుపుకొనే భోగి పండుగకు ప్రత్యేకత ఉంది భగ అనే పదం నుంచి భోగి వచ్చిందంటారు పెద్దలు దక్షిణా యనానికి చివరి రోజుగా భోగిని భావిస్తారు అందుకే దక్షిణాయనంలో పడ్డ కష్టాలు బాధలను భోగి మంటల రూపంలో అగ్ని దేవుడికి సమర్పించి రాబోయే ఉత్తరాయణ కాలంలో సుఖసంతోషా లను ప్రసాదించాలనే పరమార్ధమే భోగి పండుగ విశిష్టత జిల్లాలోని,పట్టణాలు, గ్రామాల్లో సంక్రాంతి ముచ్చటైన పండుగ పల్లెల్లో చిన్నాపెద్దా అందరూ కలిసి ఆనందంగా జరుపుకునే వేడుక మూడురోజుల పాటు జరిగే సంక్రాంతి పండుగ కొత్త ఆనందాలను మోసుకొస్తుంది. భోగి, సంక్రాంతి, కనుమ.. ఇలా మూడు రోజులు ప్రతి ఇంటా సంతోషమే పాతకు స్వస్తికొత్తకు ఆహ్వానం భోగి నాడు తెల్లవారుజామునే లేచి భోగిమంటలు వేయడం ఆనవాయితీ. ఆవు పేడతోతయారైన పిడకలు, మామిడి, రావి, మేడి చెట్ల అవశేషాలు, తాటాకులు లాంటివి భోగి మంటల్లో వేస్తారు. అంతేకాదు ఇంట్లోని పాత వస్తువులను కూడా భోగి మంటల్లో వేస్తుంటారు. మిగతా 2లో

## సీఎం నోట రాచకొండ అభివృద్ధి మాట

**సంతోషం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**



ఇటీవల ఓ జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి ( ఫైల్ )

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 13) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోట రాచకొండను అభివృద్ధి చేయొచ్చు అనే మాట వినపడింది. దీంతో మంచాల మండలానికి ఆనుకొని పక్కనే ఉన్న రాచకొండ ప్రాంతాన్ని అబివృద్ధి చేయొచ్చు అనే మాట సీఎం రేవంత్ రెడ్డి నోట రావడంతో మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల నగరంలో ఓ చాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. అమరావతి నగరాన్ని అభివృద్ధి చేసినట్లుగానే రాచకొండను అధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దే అవకాశాలు ఉన్నాయన్నారు. రాచకొండ గుట్టలు 50వేల ఎకరాలు విస్తరించి ఉన్నాయని, హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ పట్టణాలు ఆనుకొని ఉందన్నారు. నగరానికి అతి సమీపంలో ఉన్న రాచకొండ అతి సుందరమైన కొండలని, ఇక్కడ పెట్టుబడులు పెట్టడం ద్వారా మరో అధ్యాత్మిక అందమైన నగరంగా తీర్చిదిద్దొచ్చన్నారు. పారిశ్రామిక, ఆధ్యాత్మిక వేత్తలు పునరాలోచించుకొని రాచకొండను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దాలని అందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని సూచించారు.

## అనంతగిరిలో అదుపు తప్పి పొదల్లోకి దూసుకెళ్లిన బస్సు

- ప్రయాణికులకు తృటిలో తప్పిన ప్రమాదం - సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు



ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 13)ః అనంతగిరి కొండల్లో ఆర్టీసీ బస్సు బ్రేకులు ఫెయిల్ కావడంతో అదుపుతప్పి పొదల్లోకి దూసుకెళ్లింది. ప్రయాణికులు తృటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఈ సంఘటన శనివారం వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లో చోటు చేసుకుంది. మిగతా 2లో

## ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానం

- నేరాల అధుపు, దొంగతనాల నివారణలో సిసి కెమెరాల పాత్ర కీలకమైనది
- సొంత నిధులు లక్షా 30వేల రూపాయలతో 15 సిసి కెమెరాలు ఏర్పాటుచేసిన ఎంపిటిసి భట్టు కిషన్‌రెడ్డి అభినందనీయులు
- కొల్కులపల్లిలో సిసి కెమెరాల ప్రారంభ కార్యక్రమంలో మహేశ్వరం డిసిపి సునితారెడ్డి, ఏసిపి శ్రీనివాస్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 13):

ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానమని, నేరాల అధుపు, దొంగతనాల నివారణలో సి.సి కెమెరాల పాత్ర కీలకమైనదని మహేశ్వరం జోన్ డిప్యూటి పోలీస్ కమీషనర్ డి. సునితారెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి శ్రీనివాస్‌లు అన్నారు. నేరరహిత సమాజ నిర్మాణాన్ని కాంక్షించి కొల్కులపల్లి గ్రామ ప్రజలందరి శాంతియుత జీవనానికి దోహదం చేసేలా ఒక లక్షా 30వేల రూపాయల సొంత నిధులు వెచ్చించి 15 సిసి కెమెరాలు ఏర్పాటుచేయించిన ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి అభినంధణీయులని, ఆయనను స్పూర్తిగా తీసుకొని అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, గ్రామాల యువజన సంఘాలు సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని వారు కోరారు. మిగతా 2లో

# క్రీడలు ఐకమత్యానికి దోహదపడతాయి

-సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పలు గ్రామాలలో క్రీడలు నిర్వహణ -ప్రారంభించిన ఎస్ఐ రవి నాయక్ -ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి





మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 13) : క్రీడలు ఐక్యమత్యంతో పాటు శారీర దారుణ్యానికి దోహదపడతాయని ఎస్ఐ రవి నాయక్, ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని రంగాపూర్, చీదేడ్, అంబోత్ తండా, ఆగపల్లిలో నిర్వహిస్తున్న క్రీడలను శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవి నాయక్, విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో క్రీడలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చీదేడ్ సర్పంచ్ రమాకాంత్ రెడ్డి, మోతీరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల రాజు, కారింగు జంగయ్య, రామచంద్ర రావు, కోటి నాయక్, గోవర్దన్ రెడ్డి, టేకుల కమలాకర్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, గుడిమల్ల చంద్రయ్య, వెదిరే సికిందర్ రెడ్డి, నాగరాజ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అవుశాపూర్ ప్రజలకు భోగి- సంక్రాంతి శుభాకాంక్షలు

**గ్రామ ప్రథమ పౌరురాలు ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి**



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (జనవరి, 13):అవుశాపూర్ గ్రామ ప్రథమ పౌరురాలు ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి గ్రామ ప్రజలకు భోగి-సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగి భోగభాగ్యాలతో, సంక్రాంతి సిరిసంపదలతో, కనుమ కనువిందుగా జరుపుకో వాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని మనసారా ఆ భగవంతుడిని కోరుకుంటున్నాని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో ,రంగు రంగుల ముగ్గులతో సంబరాలను జరుపుకోవాలని కోరారు.

## భోగ భాగ్యాలతో భోగి పండుగ

***మొదటిపేజీ తరువాయి...***

అంటే పనికిరాని చెత్త ఆలోచనలకు స్వస్తి పలికి.. కొత్త మార్గంలోకి పయనించాలని దీని అర్థం. దక్షిణాయనం నుంచి ఉత్తరాయ ణం ప్రారంభం కానుండటంతో.. కాలంతో వచ్చే మార్పులను ఆహ్వానించడానికి సిద్ధంగా ఉండాలని బోధించేదే భోగి పండుగ.పాతకు వీడ్కోలు చెబుతూ, జీవితాన్ని కొత్తగా ప్రారంభించాలని భోగికి సిద్ధమవుతారు. పాత కర్రలు, పాతబట్టలు, ఇతర పనికిరాని సరంజామాతో చలిమంటలు వేసుకుంటారు. పాత సామగ్రిని చాలా కాలం ఉంచితే వాటిలో పాములు, తేళ్లు కాపురం పెట్టే అవకాశం ఉంటుంది. అందుకే వాటిని కాల్చేయడం ద్వారా ముప్పు తప్పిం చు కోవాలని మంటలు వేస్తారు. ఆ మంట ల్లో నీళ్లు కాగబెట్టి స్నానాలు కూడా చేస్తా రు. కొత్త దుస్తుల్లో మెరిసిపోతారు. ఆడపి ల్లలు ముగ్గులతో ప్రతిభచాటుతారు. సాయంత్రం గొబ్బిళ్లు పెడతారు. భోగి పళ్లు...పిల్లలను కూడా భాగమేయ్యే అతికొద్ది పండగల్లో ఇదొకటి. ఈ రోజు బుడ్డోళ్లపై భోగిపళ్లు పోస్తారు. అందరి ముందూ పోసే ఆ రేగుపళ్లు దిష్టి తగలకుండా వారిని కాపాడతాయని నమ్మకం. రేగుపళ్లతో పాటు చిల్లర నాణేలు, చెరుకు ముక్క లు, శనగలు, ఇటీవల కొందరు చాక్లెట్లుకూడా కలుపుతున్నారు. చిల్లర కోసం పిల్లలు ఒకరిపై ఒకరు పడిపోతుంటూపెద్దలు మురిసిపోతారు. భోగిపళ్ల వెనుకకోణం కూడా ఉందని అంటారు. తలపై నడిమి భాగంలో బ్రహ్మరంధ్రం ఉం టుందని, భోగిపళ్లను పోస్తే అతి క్రియా శీలంమై, జ్ఞాపక, గ్రహణ శక్తిని పెంచు తుందని విశ్వసిస్తారు. రేగిపండుకు.. సం క్రాంతిని తీసుకొచ్చే సూర్యుడికీ మధ్య చిన్న బంధం ఒకటుంది. సంస్కృతంలో రేగిపండును అర్కఫలం అంటారు. అర్కుడు అంటే సూర్యుడు. సూర్యుడు పిల్లలను చల్లగా చూడాలన్న ఉద్దేశం కూడా భోగిపళ్ల వెనుక ఉంది. భోగిపళ్ల వెనుక ఇంకా చాలా కారణాలు ఉన్నాయి. బదరికావనంలో ఘోర తపస్సు చేస్తున్న శివుడి కరుణ కోసం దేవతలు అతనిపై బదరీఫలాలు (రేగుపళ్లు) పోశారని అంటారు.

## అనంతగిరిలో అదుపు తప్పి పొదల్లోకి దూసుకెళ్లిన బస్సు



***మొదటిపేజీ తరువాయి...*** వికారాబాద్ నుంచి తాండూర్ కు వెలుతున్న బస్సు అనంతగిరి కొండల్లోని ఆఖరి మూలమలుపు సమీపంలో అదుపుతప్పి పొదల్లోకి దూసుకెళ్లింది. దీంతో ప్రయాణికులు భయంతో ఒక్కసారిగా కేకలు వేసి ఎలా బయటపడాలి అని భయపడ్డారు.ఈ ప్రమాదంలో 10 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ఎదురుగా ఇతర వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.బస్సు బ్రేక్స్ ఫెయిల్ అవడం వల్లే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు అంటున్నారు.ధారూర్ ఎస్ఐ సంతోష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో 10 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ఎదురుగా ఇతర వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. క్షతగాత్రులను వికారాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## బాధితునికి ఫోన్ అందజేసిన చన్‌గోముల్ ఎస్ఐ గిరి



బాధితునికి ఫోన్‌ను అందజేస్తున్న ఎస్ఐ గిరి.

పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 13)ః మండల పరిధిలోని తుర్క ఎంకేపల్లి గ్రామానికి చెందిన పర్షమోనీ తిరుమలేష్ గత కొన్ని రోజుల క్రితం తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నారు. బాధితుడు ఇట్టి విషయమై చెన్గోముల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో, పోలీసులు సిఇఐఆర్ యాప్ ఆధారంగా ట్రేస్ చేసి ఫోన్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ గిరి తెలిపారు. శనివారం బాధితుడు తిరుమలేష్ కు ఎస్ఐ గిరి మొబైల్ ఫోన్ ను అందజేసినట్లు తెలిపారు.

## ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానం

***మొదటిపేజీ తరువాయి...*** మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలో తరుచుగా చోటుచేసుకుంటున్న దొంగతనాల నివారణకై పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సూచన మేరకు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి సొంత నిధులు లక్షా 30వేల రూపాయలతో గ్రామంలోని వివిధ కూడళ్ళతో పాటు స్థానిక దేవాలయంలో ఏర్పాటుచేసిన సిసికెమెరాల ప్రారంభ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం జోన్ డిప్యూటి పోలీస్ కమీషనర్ సునితారెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి శ్రీనివాస్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డితో పాటు రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్ల సి.ఐలు, ఎస్.ఐలతో కలిసి డిసిపి, ఏసిపిలు రిబ్బన్ కట్‌చేసి సిసి కెమెరాలను లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు స్థానికులతో కలిసి డిసిపి సునితారెడ్డి, ఏసిపి శ్రీనివాస్‌లకు ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరరహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా తమ కొల్కులపల్లి గ్రామంలో సొంత నిధులతో 15 సిసి కెమెరాలు ఏర్పాటుచేయించడం జరిగిందని, రాబోవు రోజుల్లో అవసరమైతే మరిన్ని ఏర్పాటుచేసేలా తోడ్పాటునందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సి.ఐ రాజశేఖర్, ఎస్.ఐ ఉపేందర్, రాచకొండ పోలీస్‌కమీషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్ల సి.ఐలు, ఎస్.ఐలు, కొల్కులపల్లి గ్రామస్థులు, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌ను యువజన సంఘాల సభ్యులకు అందజేత




యువకులకు కిట్లు అందిస్తున్న నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 13)ః యువత క్రీడల్లో రాణించాలని సాల్వీడ్ గ్రామ సర్పంచ్ గడుసు బాలయ్య అన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామంలో గ్రామ యువజన సంఘాల సభ్యులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత క్రీడల్లో రాణించేందుకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను యువజన సంఘాలకు అందిస్తున్నారని అన్నారు. యువత చదువుతో పాటు తమకున్న సమయాల్లో క్రీడలు కూడా నేర్చుకొని క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడలు అన్ని విధాలుగా ఉపయోగపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కావలి 3 హన్మంతు, ఈడిగి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లాలు, యువజన సంఘాల సభ్యులు ప్రభుగౌడ్, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

***మొదటిపేజీ తరువాయి...*** గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకించి ఉదయం వేసే ముగ్గులు, గొబ్బెమ్మలు అక్కడ ఉండే సందడి ఎంతో ఆనందాన్నిస్తుందని... ధాన్యం ఇళ్ళకు రావడంతో పాటు సిరిసంపదలతో రైతులతో పాటు అందరూ జరుపుకొనే ఈ సంక్రాంతి పండగ ప్రజల్లో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొందని కలెక్టర్ గౌతం పేర్కొన్నారు. గ్రామాలతో పాటు ప్రస్తుతం పట్టణాల్లో సైతం భోగి మంటలు, ముగ్గులు, గంగిరెద్దులు, హరిదాసు పాటలు, గాలిపటాల సందడితో పాటు ఇళ్ళల్లో పిండివంటలు, పశువుల ప్రదర్శనలు సంక్రాంతి శోభను సంతరించుకొని మంచి వాతావరణంలో ప్రజలు గడుపుతారని తెలిపారు. అలాగే గాలిపటాలు ఎగురవేసే సమయంలో విద్యుత్తు వైర్లు, ఇళ్ళపై అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆనందోత్సాహాల మధ్య పండగ జరుపుకోవాలని కలెక్టర్? ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్? గౌతమ్? భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

# అసెంబ్లీ స్పీకర్‌ను కలిసిన లియాఫీ నాయకులు



స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న లియాఫి నాయకులు

వికారాబాద్ మేజర్‌న్యూస్ (జనవరి 13)ః లియాఫీ ఆలిండియా సలహాదారు సింగారపు శ్రీనివాస్ నేతృత్వంలో శనివారం రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ని కలిసిన వికారాబాద్ లియాఫి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వికారాబాద్ ఎమ్మెల్యే ప్రసాద్ కుమార్ శాసన సభ స్పీకర్ గా ఎన్నికైన నేపథ్యంలో శనివారం వారిని వారి స్వగృహంలో పుష్పగుచ్చం అందజేసిన భినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా వికారాబాద్ ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ లియాఫీ సమావేశానికి రావాల్సిందిగా నేతలు స్పీకర్‌ను ఆహ్వానించారు. అందుకు సానుకూలంగా స్పందించిన స్పీకర్ పొదుపుతో పాటు భీమా సౌకర్యం కల్పించే ఎల్ఐసి ఏజెంట్లు అంటే తనకు అభిమానం అన్నారు. స్పీకర్ ను కలిసిన వారిలో లియాఫీ హైదరాబాద్ డివిజన్ కౌన్సిల్ కార్యదర్శి సుదర్శనం, కన్వీనర్ కిచన్నగారి వెంకట్ రెడ్డి, ఆలిండియా కార్యవర్గ సభ్యులు బస్వలింగం పటేల్, వికారాబాద్ బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు బి. శ్రీనివాస్, బి.మాణిక్యరెడ్డి , సీనియర్ నాయకులు క్రిష్ణారెడ్డి, కేఎస్ఎన్ రెడ్డి, గడిల మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# అనుమతులు లేని రిసార్ట్స్‌కు నోటీసులు జారీ

## ★ నోటీసులను లెక్కచేయకుండా రిసార్ట్స్ నడుపుతున్న నిర్వాహకులు




అనుమతులు లేని రీసార్ట్స్‌కి నోటీసలు ఇచ్చిన అధికారులు



అనుమతులు లేని రీసార్ట్స్‌కి నోటీసలు ఇచ్చిన అధికారులు

వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 13)ః వికారాబాద్ జిల్లాలో అనుమతులు లేకుండా ఏదేచ్ఛగా రిసార్ట్స్, ఫామ్ హౌస్ లు నిర్మాణం జోరుగా సాగుతుంది. గత ప్రభుత్వంలో అనుమతులు లేకుండా రిసార్ట్స్ నడిపి నిర్వాహకులు సొమ్ము చేసుకున్నారు. గతంలో అనుమతులు లేవని యాక్షన్ తీసుకున్న ఎమ్మార్వోను ప్రజాప్రతినిధి ఇతర మండలానికి ట్రాన్స్ఫర్ చేశారు. దానిని దృష్టిలో పెట్టుకొని ఏ అధికారి కూడా అటువైపు వెళ్ళాలంటే జంకారు. వికారాబాద్ మండల పరిధిలోని గోదాంగూడ రెవెన్యూ పరిధిలో అక్రమంగా అనుమతులు లేకుండా రిసార్ట్స్ నడుపుతున్నారు. ఎన్నో రోజులుగా ఇవి నడుస్తున్న అటువైపు వెళ్లి నోటీసులు ఇచ్చిన దాఖలాలు లేవు. గోదంగూడ పరిధిలోని అనుమతుల్లేని ఆరు రిసార్ట్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారు. నోటీసులు ఇచ్చిన వాటిలో పెంగ్విన్, ది ట్రీ వండర్సెస్, అవని, టికీ, ది నేచర్ రీ ట్రీట్, ది మూన్ లైట్ రిసార్ట్స్‌కి నోటీసులు ఇచ్చినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఈ నోటీసులు జనవరి 4న ఒక నోటీస్ ఇవ్వగా, మరో నోటీస్ కూడా ఇచ్చామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఇప్పటివరకు ఎలాంటి అనుమతుల డాక్యుమెంట్స్ అందలేదన్నారు. జిల్లా పంచాయతీ శాఖ అధికారి, మండల పంచాయతీ అధికారి ఆదేశానుసారం నోటీస్‌లు ఇచ్చామన్నారు. నోటీసులు ఇచ్చాక కూడా యథేచ్ఛగా రిసార్ట్స్ తెరిచి బుకింగ్స్ తీసుకొని రిసార్ట్స్ నడుస్తున్నాయని తెలుస్తుంది. ఇప్పుడైనా అనుమతులు లేని రిసార్ట్స్ ను తొలగిస్తారో లేదో వేచి చూడాలి.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు వేతనాలు అందించాలి

### ఎస్టీయూ వికారాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్, ఎండీ.షఫీ




కొడంగల్‌రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 13): సమగ్ర శిక్ష ప్రాజెక్టులో రాష్ట్ర వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న 22,500 మంది ఉద్యోగులకు నవంబరు, డిసెంబరు నెలలకు సంబంధించిన వేతనాలను వెంటనే అందించాలని ఎస్టీయూ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి ఎండీ.షఫీ అన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ సమగ్ర శిక్ష ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలు అందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సంక్రాంతి పండగ సమయంలో వేతనాలు అందించకపోవడం బాధాకరం అన్నారు. కుటుంబ పోషణ, పిల్లల పాఠశాలల ఫీజులు, తల్లిదండ్రుల ఆరోగ్య సమస్యలకు కావాల్సిన వైద్యం కోసం డబ్బులు లేక అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి వారికి వేతనాలు అందించాలని కోరారు.

## నిషేధిత చైనా మాంజ పట్టివేత



వికారాబాద్ మేజర్‌న్యూస్ (జనవరి 13)ః జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి ఎం ప్రశాంత్ వర్ధన్ మరియు వారి యొక్క సిబ్బంది శనివారం నమ్మదగిన సమాచారం మేరకు వికారాబాద్ పట్టణంలోని మహాశక్తి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసుకున్న దినేష్ మరియు రాంబాబు పతంగి షాపులలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా 6 పెద్ద చరకాలు, 20 చిన్న చరకాలు, 30 లూస్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని సిజ్ చేసి వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశారు.

## ఇంట్లో నుండి తప్పిపోయిన వృద్ధురాలి

## నాలుగు నెలల తర్వాత తలపుర్రే లభ్యం



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 13)ః కుల్కచర్ల మండలం పరిధిలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో ఓ వృదురాలి తలపుర్రే, వెంట్రుకలు లభ్యమైన సంఘటన చోటుచేసు కుంది. ఎస్సై శ్రీశైలం తెలిపిన వివరాల ప్రకారం.. దొంగఎంకేపల్లి గ్రామానికి చెందిన ఆనంతమ్మ (60) ఆమె మానసిక పరిస్తితి బాగా లేక పిచ్చిపిచ్చిగా వుండి కల్లు తాగే అలవాటు కూడా వున్నందున గత నాలుగు నెలల క్రితం చుట్టూ పక్కల గ్రామాలలో తిరుగుతూ కల్లు తాగిన మత్తులో అపస్మారక స్థితిలోకి వెళ్ళి రాంరెడ్డి పల్లి గ్రామ శివార్లలో జనసంచారం లేని ప్రాంతంలో చనిపోయి ఉండొచ్చని చెప్పారు. వర్షాలు ఎక్కువగా వుండటంతో ఇటు చుట్టుపక్కల ఎవరూ చూడకపోవటంతో ఆమె శవము కుళ్లిపోయి ఇటు చుట్టుపక్కల ఎవరూ రాకపోవటం, చూడకపోవటం వల్ల శవము కుళ్లిపోయి ఎముకలుగా మారి చిందరవందర అయినట్లున్నది, ఇక్కడ పుర్రె మరియు వెంట్రుకలు మాత్రం వుండి అట్టి వెంట్రుకలలో నల్లటి మొలదారానికి కట్టినటువంటి ఆమె ఇంటి తాళం చెవి మాత్రం ఇక్కడ వున్నాయి. ఇట్టి ఘటన గురించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## స్వామి వివేకానంద బోధనలు

# యువతకు స్ఫూర్తిదాయకం

### ఘట్‌కేసర్ మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 13): స్వామి వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా శుక్రవారం ఆవుశాపూర్ గ్రామంలో గల వివేకానంద విగ్రహానికి ఉపసర్పంచ్ ఎలుసాని ఐలయ్య యాదవ్, ఎఫ్ఎస్ సిఎస్ మాజీ చైర్మన్ డొంకెని బిక్షపతి గౌడ్, వార్డు సభ్యులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి వివేకానందుడని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆయన గురువు రామకృష్ణ పరమహంస పేరున రామకృష్ణ మిషన్, మఠాలను స్థాపించి ఎందరో విద్యావంతులను సమాజ సేవకు అంకితం చేశారన్నారు. యువతకు స్ఫూర్తిగా, మార్గ నిర్దేశకుడిగా వివేకానంద నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొడిగె శ్రీనివాస్ గౌడ్, కొలిచెలిమే వీరేశం, కవాడి కుశలవ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, పెద్దోళ్ల శ్యామ్ రావు, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా కలపను తరలిస్తున్న లారీ పట్టివేత

- డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు
- చన్‌గోముల్ ఎస్ఐ గిరి



పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 13)ః అక్రమంగా కలపను తరలిస్తున్న లారీని పోలీసులు అదుపులోకి తీసుకొని చెన్గొముల్ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్ఐ గిరి తెలిపారు. మండల పరిధిలోని కండ్లపల్లి గేటు సమీపంలో టీ నగేష్ పిసి హెచ్‌జి మల్లేష్ లు రాత్రి 9 గంటల సమయంలో కండ్లపల్లి గేటు సమీపంలో గస్తి నిర్వహిస్తుండగా కొడంగల్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీని ఆపి తనిఖీ చేయగా అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా కలపను తరలిస్తున్నట్లు గుర్తించారు. మహమ్మద్ ఖలీద్ తండ్రి మహమ్మద్ మహబూబ్ (24) వృత్తిః డ్రైవర్, రావులపల్లి గ్రామం కొడంగల్ మండలం వికారాబాద్ జిల్లాకు చెందిన వారు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కలపను దర్జాగా టీఎస్ 32 టి 05 89 గల లారీలు తరలిస్తూన్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు కలపను అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఎస్‌జెఆర్ సేవలు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

▶▶ తెలంగాణ ఏర్పాటులో కీలకభూమిక పోషించిన కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి ▶▶ ఉత్తమ పార్లమెంటేరియన్‌గా విలువలతో కూడిన రాజకీయాలు సల్పి జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు ▶▶ ఎస్.జె.ఆర్ జయంతి, వర్ధంతులను అధికారకంగా నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం: మండల కాంగ్రెస్ నేతలు కాట్ల యాదయ్యగౌడ్ , బొజ్జ మోహన్‌రెడ్డి, గ్యార నర్సింహ్మలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 13): విలువలతో కూడిన రాజకీయాలు సల్పి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా పురస్కారం అందుకున్న దివంగత కేంద్ర మాజీ మంత్రి సూధిని జైపాల్‌రెడ్డి జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం హర్షణీయమని మాడ్గుల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ బొజ్జ మోహన్‌రెడ్డి, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మలు అన్నారు. 6 దశాబ్ధాల ప్రత్యేక రాష్ట్ర సాధన ఉధ్యమంలో అసువులుబాసిన యువకులు, విద్యార్థుల ఆత్మబలిదానాలను అప్పటి యూపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీకి వివరించి తెలంగాణ ఏర్పాటుకు జైపాల్‌రెడ్డి ఎనలేని కృషిచేశారని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం జైపాల్‌రెడ్డి జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం పట్ల శనివారం వారు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉధ్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలో యూపిఏ ప్రభుత్వాన్ని ఒప్పించి స్వరాష్ట్ర కలను సాకారం చేయడంలో ఎస్‌జెఆర్ పాత్ర మరువలేనిదని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు పార్లమెంటులో బిల్లు పెట్టించి, ఆనాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చినా త్యజించిన గొప్ప నేత జైపాల్‌రెడ్డి అని వారు కొనియాడారు. ప్రజాస్వామ్యబద్దంగా అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికై కృషిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత సూధిని జైపాల్‌రెడ్డి జయంతి, వర్ధంతిలను అధికారికంగా జరుపతలపెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు.

# కులమతాలకతీతంగా పండుగలు జరుపుకోవాలి

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 13) ఃకులమతాలకతీతంగా పండుగలు జరుపుకోవాలని చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, పామెన జ్యోతిభీంభరత్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో శనివారం చేవెళ్ల మార్కెట్ యార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు, విద్యార్థులు ముగ్గులో పోటీపడ్డారు. సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబించేలా ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. పండగలు అందరూ కలిసిమెలిసి జరుపుకుంటే సోదరభావం పెంపొందుతుందన్నారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థినిలు మొదటి బహుమతి సీమ, రెండవ బహుమతి మనిషా



ముడిమ్యాల, మూడవ బహుమతి వైష్ణవి చేవెళ్ల, మహిళలు మొదటి బహుమతి ఎస్.జ్యోతి, రెండవ బహుమతి గుడుపల్లి శ్వేత, మూడవ బహుమతి కె.అపర్ణ వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మండల ఆయా గ్రామాల మహిళలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# మణికొండలో ముగ్గుల పోటీలు



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 13)ః సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని 11వ వార్డు నెమలి నగర్ కాలనీలో వార్డు కౌన్సిలర్ లక్ష్మీనారాయణ ఆద్వర్యంలో మహి ళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మున్సిపల్ చైర్మన్ నరేందర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముగ్గులు వేసినవారికి బహు మతు లను అందజేసి, ప్రతి ఒక్కరు సంక్రాంతి పండుగ బాగా జరుపు కొవాలని తెలిపారు. అలాగే మున్సిపల్ ప్రజలందరికి ముందుంగా సంక్రాంతి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మీనా ముత్యాలు, శ్వేతా కిరణ్‌కుమార్, కో అప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్, యాలల నరేష్, రాజశేఖర్‌తో పాటు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారీస్ క్యాలెండర్ ఆవిష్కరణ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 13) ఃచేవెళ్ల మండల కేంద్రంలో శనివారం బ్రహ్మ కుమారీస్ సెంటర్ చేవెళ్ల మండల ఇంచార్జీ బాల్‌రెడ్డి నేతృత్వంలో బ్రహ్మ కుమారీస్ వారి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా సర్పంచ్ శైలజాఆగిరెడ్డి మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చు కోవాలని సూచించారు. ప్రతిరోజు స్మరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పామెన జ్యోతిభీంభరత్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గోనె ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# అయోధ్య రాముడి అక్షింతల ఊరేగింపు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 13 )భవ్య రామ మందిరం అయోధ్య లో నిర్మిస్తున్న సందర్బంగా దేశంలో ప్రతీ గడపకు రామయ్య అక్షింతలు వితరణ చేస్తున్న సందర్బంగా శనివారం ఆమనగల్లు మున్సిపాలిటీ 13వ వార్డులో రామయ్య అక్షింతలను వార్డు ప్రజలతో కలిసి ఆమనగల్లు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, ఊరేగింవు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు శ్రీధర్. వార్డు ప్రజలు జగన్, సత్యారాములు, నరసింహ, సత్యనారాయణ, నాగభూషణం, శ్రీనివాస్ చారి, రవి, వెంకటేష్, శేఖర్ గౌడ్, కిషోర్, జంగయ్య, సుమతి, కృాఎష్ణవేణి, హేమ, వుష్పమ్మ, చంద్రకళ, సంతోష, మంజుల, శ్రీదేవి, పల్లవి, లక్ష్మి, ధనమ్మ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ప్రశాంతత

## సంఘుసేవకర్త పాపిశెట్టి రాము





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 13 ) క్రీడలతోనెమానసిక. ఉల్లాసం ప్రశాంతత .లభిస్తుందని ప్రముఖ సంఘ సేవ కర్త పాపిశెట్టి రాము అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోకేంద్రంలో అమనగల్లు ప్రీమియర్ లీగ్ సిసన్ -01ఆమనగల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమనగల్లు ప్రీమియర్ లీగ్ మ్యాచ్ ను అయ్యప్పకొండ వద్ద ఆయన ఇరుజట్ల తో కలిసి ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలపై ఆసక్తి ఉన్న యువతీ యువకులు క్రీడలు ఆడటం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు శరీర దారుఢ్యం అభివృాఎద్ధి చెందుతుందని. మానసిక ప్రశాంతత కోసం క్రీడలు ఎంతగానో దోహదపడతాయని. ఆయన తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తూ గ్రామ మండల స్థాయి క్రీడాకారుల ఇలాంటి క్రీడలలో వారి నైపుణ్యాన్ని వెలికి తీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీం ప్రాంఛైజీ ఓనర్స్, జట్ల ఆటగాళ్లు ఆర్గనైజేషన్ సభ్యులు టిల్లు యాదవ్, శివ సూర్య, కొమ్ము ప్రసాద్, సైదులు, గణేష్, నరేష్, అశోక్, గోపి, నాయకులు కృాఎష్ణ నాయక్, ఒగ్గు మహేష్, దేవేందర్, భాస్కర్, మల్లేష్, రాజు పాల్గొన్నారు.

# ఆకులమైలారంలో నూతన చౌకధరల దుకాణం ప్రారంభం



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 13): నూతన చౌకధరల దుఖాణం మార్కెట్ కమిటీ చైర్మన్ దేవరశెట్టి చంద్ర శేఖర్, గ్రామ సర్పంచ్ గౌరిగె రాజు కళమ్మలు కలిసి ప్రారంభించారు. మండల పరిధిలోని అకులమైలారం గ్రామంలో షాపు నెంబర్ 20 గత కొన్నిరోజులు ఇంచార్జీ ఉండడంతో ప్రజల ఇబ్బందులు దృష్ట్యా నూతన డీలర్ నియామకం జరగడంతో శనివారం చైర్మన్, సర్పంచ్, ప్రజాప్రతనిధులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం చౌకధరల దుఖాణం ద్వారా అందించే సరుకులను సక్రమంగా అందించే విధంగా కృషి చేయాలని సూచించారు. కార్యమ్రమంలో ఎంపీటీసీ అచ్చన పద్మపాండు, ఉపసర్పంచ్ ఎడ్ల రామ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దేవరశెట్టి నందీఃశ్వర్, మాజీ ఎంపీటీసీ గండు సురేష్, వార్డు సభ్యులు అచ్చన మల్లయ్య, గండు మహేందరన్, అల్లం తిరుమల వీరేష్, బూచిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పొన్న అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్ తిరుపతయ్య, కాంగ్రెస్ అధ్యక్షుడు గండికోట యాదయ్య, నోముల నర్సింహ, రావుల జంగయ్య, అండెకార్ సురేందర్, రాములు సురేష్, అచ్చన పాండు( టైర్), గౌరిగె జంగయ్య, రమేష్, తల్లోజి వెంకటేష్, రావుల సత్తయ్య, నక్క మైసయ్య, గుంపెనీ నవాజ్, భాను, బొడ్డుపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జుంటుపల్లిలో ముగ్గుల పోటీలు

## గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసిన డాక్టర్ రవీందర్ రావు, శ్యాంసుందర్ రావు



బహుమతులు అందుకున్న మహిళలు



యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 13)ః మండల పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో యాలాల మాజీ ఎంపీపీ, జె,సుమిత్ర దేవి జ్ఞాపకర్ధంతో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీకి మహిళల నుంచి విశేష స్పందన వచ్చింది. విద్యార్థినులతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీకి జుంటుపల్లితో పాటు పరిగి, వికారాబాద్, అక్కంపల్లి, పగిడిపల్లి గ్రామాల నుంచి మహిళలు ఉత్సాహంగా, స్వచ్ఛందంగా పాల్గొన్నారు. గెలుపొందిన వారిలో మొదటి బహుమతి రూ3000/- నగదును



బహుమతులు అందజేస్తున్న దృశ్యం.

మంజుల (పరిగి), రెండో బహుమతి రూ. 2000/- చొప్పున సువర్ణ (వికారాబాద్) హరిలతా (జుంటుపల్లి),మూడో బహుమతి రూ. 1200/- ప్రవళిక (జుంటుపల్లి) అందుకున్నారు. అంతేకాకుండా మొత్తం 34 మంది పోటీలో పాల్గొనగా వారందరు కన్సోలేషన్ బహుమతులు అందుకున్నారు. ప్రవళిక, అంబమ్మ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ రవీందర్ రావు, కన్వీనర్ శ్యాంసుందర్ రావు, కో కన్వీనర్ వెంకట్ రాములు, మాధవరెడ్డి, రాములు, ముకుందం గౌడ్, ముజీర్, నర్సింలు, బసప్ప, గ్రామస్తులు,మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యలోని రామజన్మభూమి అక్షింతల శోభాయాత్ర

- అగ్గనూర్ నుంచి జుంటుపల్లి శ్రీసీతారామ చంద్ర స్వామి
- దేవాలయం వరకు అక్షింతలతో శోభాయాత్ర





యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 13)ః మండల పరిధిలోని శనివారం రామ జన్మభూమి తీర్ధ క్షేత్ర ట్రస్టు వారి ఆధ్వర్యంలో అయోధ్యలోనీ శ్రీ రామ జన్మభూమిలో అభిషేకం చేయబడిన అక్షింతల శోభాయాత్ర అగ్గనూర్ నుంచి జుంటుపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ రామాలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు.దారిపొడవునా మహిళలు, భక్తులు స్వాగతం పలికారు. ఈ శోభాయాత్ర కార్యక్రమంలో శ్రీ రామ జన్మభూమి తీర్ధ క్షేత్ర ట్రస్టు సభ్యులు,పెద్ద మొత్తంలో మహిళలు మంగళ హారతులతో హిందు వాహిని హిందూలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేవాలయం ఆలయ అర్చకులు వదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సుభాన్ రెడ్డి, శ్రీనివాస్ ఆధ్వర్యంలో అక్షింతలు వివిధ దగ్గర గ్రామాల్లో ఈ నెల 21 న అగ్గనూర్ ఆదివారం ప్రతి ఇంట్లో అక్షింతలు పెట్టి పూజ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్గనూర్ సర్పంచ్ భీమప్ప, శ్రీశైలం జయప్ప, పండరినాథ్, నాగరాజ్ గౌడ్, ఉపరి శాంతు, శ్రీరామసేన యువ సైనికులు ఆర్ఎస్ఎస్, కర్ర సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా..ఉల్లాసంగా వికాస్ విద్యార్థుల పిక్నిక్







వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 13)ః విద్యార్థులలో సామాజిక దృక్పధాన్ని, మానసిక పరిపక్వత ను, దేశభక్తి ని పెంపొందించడానికి విద్యా భోధనతో పాటు పలు విద్యేతర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ అన్నారు. కళాశాల నుండి ప్రతి సంవత్సరం చేపట్టే పిక్నిక్ కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం హైద్రాబాద్ రావిర్యాల లోని వండర్ లా కు కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు వెళ్లారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థులను విద్యకు మాత్రమే పరిమితం చేస్తునారని, దీనితో విద్యార్థులు మానసికంగా ఎదగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిపూర్ణ విద్యా వికాసానికి విద్యేతర కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. అందులో భాగంగా పిక్నిక్, విహార యాత్ర,క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పలువురు ప్రముఖుల జయంతి కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నామన్నారు. ఒక రోజు పిక్నిక్ కార్యక్రమంలో భాగంగా వండర్ లా విద్యార్థులు ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొన్నారని తెలిపారు. అధ్యాపకులతో కలిసి విద్యార్థులు పలు రకాలుగా సంతోషంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు ప్రభాకర్ రెడ్డి, రాంచందర్, కృష్ణ, రమేశ్, చిన్నికృష్ణ, రాములు, శివ నాయక్, కలావతీ తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీ : వ్యక్తి మృతి

★ చెన్గోముల్ ఎస్ఐ గిరి



పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 13)ః ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని ఓ వ్యక్తి మరణించిన సంఘటన చెన్గముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది స్థానికులు మరియు ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని సోమనుగుర్తి గ్రామానికి చెందిన గజ్జల సాయికుమార్ (29) వృత్తి డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పని నిమిత్తం పొరుగురు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో సోమను గుర్తి గేటు వద్దకు రాగానే అతివేగంతో అజాగ్రత్తతో ఎదురుగా వస్తున్న బైక్ రైడర్ ప్రమాదానికి కారణమైనట్లు తెలిపారు. తన భర్త మరణానికి కారణమైన బైక్ రైడర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

# సంక్రాంతి శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



మేడ్చల్,జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జనవరి,13):సంక్రాంతి పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరుతూ అందరికీ పండగ శుభాకాంక్షలు తెలిపారు మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి... భోగ భాగ్యాల నిచ్చే భోగి, సరదాలు పంచే సంక్రాంతి వేడుకలను అందరూ సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. గాలిపటాలు ఎగుర వేసే విషయంలో పిల్లలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. తెగిపోయిన వాటిని పట్టుకునేందుకు ప్రయత్నించ కూడదని ఆ సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని మల్లారెడ్డి సూచించారు. ముగ్గులు వేసే విషయంలో మహిళలందరూ పోటీపడుతుంటారని ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు దర్శనమిస్తాయని పేర్కొన్నారు.

# భోగి - సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

## మేడ్చల్ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( జనవరి,13: మేడ్చల్ నియోజకవర్గ ప్రజలందరికి భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు అని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ... తెలుగు ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీకలన్నారు. మూడు రోజులు సంక్రాంతి పండుగ తెలంగాణలో పల్లెల్లో సందళ్ళు, సరదాలు, జ్ఞాప కాలు, గొబ్బెమ్మలు, డూడూ బసవయ్యలు, వివిధ రకాల ముగ్గులతో పంచే పెద్ద పండుగ అన్నారు. ధనిక, పేద తేడాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు పండుగను సంతోషంగా జరుపు కోవాలని కోరారు. ప్రతి పండుగలో సంస్కృతితో పాటు శాస్త్రీయత దాగి ఉందని, రైతులకు వ్యవసాయాన్ని పండుగ చేశామని, సాగు, సౌభాగ్యాలకు పట్టంకట్టే పండుగ, పేద ప్రజలకు ఈ నూతన ప్రభుత్వం ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదుకుంటామన్నారు. పాడిపంటలతో, సుఖసంతోషాలతో ఉంటూ ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.

# సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

## - నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి



కీసర,మేజర్ న్యూస్ జనవరి,13): నాగారం మున్సిపల్ పరిధిలోని ప్రజలు సంక్రాంతి పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాగారం మున్సిపల్ ప్రాంతంలోని ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతిని తీసుకురావడంతో పాటు,నాగారం మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో పయనించాలని ఆయన ఆకాంక్షించారు. గాలిపటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ, పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని చైర్మన్ చంద్రా రెడ్డి కోరారు.

# ఎన్నేపల్లి గ్రామంలో

## రామజన్మభూమి అక్షింతల శోభాయాత్ర



యాలాల్, మేజర్న్యూస్ (జనవరి 13)ః యాలాల మండలం:పరిధిలోని ఎన్నేపల్లి గ్రామంలో శనివారం రామ జన్మభూమి తీర్ధ క్షేత్ర ట్రస్టు వారి ఆధ్వర్యంలో అయోధ్యలోనీ శ్రీ రామ జన్మభూమిలో అభిషేకం చేయబడిన అక్షింతల శోభాయాత్ర శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో అక్షింతలతో ప్రతి ఇంటికి అందజేయాలని శనివారం ప్రతి ఇంట్లో అయోధ్య అక్షింతలతో ప్రత్యేక పూజలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, పూజారి కిష్టప్పగ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అయోధ్య రాముడి అక్షింతలు దక్కడం పూర్వజన్మ సుకృతం

**- ఇర్విన్ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 13): 500 యేండ్ల చరిత్ర కలిగిన అయోధ్య రామమందిరం నుండి తమ గ్రామానికి అక్షింతలు పంపిన రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్ అన్నారు. ఈనెల 22న ప్రాణప్రతిష్ట నిర్వహించే అయోధ్య రాముడి అక్షింతలు దక్కడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఇర్విన్ గ్రామంలో శనివారం బిజెపి మండల ఉపాధ్యక్షులు మాదాసు వెంకటయ్య గౌడ్, రామభక్తుల ఆధ్వర్యంలో అయోధ్య రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ నుండి అందిన అక్షింతల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి తిరిగి నిర్వహిస్తు నివాసానికి చేరిన రామభక్తులు, స్థానిక నాయకులకు సర్పంచ్ పుష్పలతజంగయ్యయాదవ్ స్వాగతం పలికి స్వామివారి అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తమ గ్రామస్థులకు అయోధ్య రామమందిర అక్షింతలు అందడం సంతోషంగా వుందన్నారు. ఈనెల 22న



అయోధ్య రామమందిరంలో నిర్వహించే ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి భక్తులంతా తరలాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామకమిటి మాజీ అధ్యక్షులు గుండె ఎల్లయ్యగౌడ్, స్థానిక నాయకులు కడారి కొండల్‌యాదవ్, పందుల శ్రీనుగౌడ్, బొమ్మల రాములుగౌడ్, బావండ్లపల్లి యాదయ్య, కల్లెం కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో సర్పంచ్ పులికంటి లక్ష్మయ్యతో కలిసి రామభక్తులు అయోధ్య రామమందిర అక్షింతలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. అంతకుముందు స్థానిక ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో స్వామివారి అక్షింతలకు సర్పంచ్, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో ప్రతిభ కనభర్చి గుర్తుంపు తేవాలి : సర్పంచ్ కాకి ఇందిరమ్మ దశరథ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 13): యువత క్రీడల్లో ప్రతిభ కనభర్చి గుర్తింపు తీసుకరావాలని సర్పంచ్ కాకి ఇందిరమ్మదశరథ అన్నారు. కందుకూరు మండలం అన్నోజిగూడ గ్రామంలో శనివారం ఏఎన్‌జీ ప్రీమియర్ క్రికెట్ లీగ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో సర్పంచ్ సర్పంచ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ.... క్రీడలతో శారీరక ధారుఢ్యంతో పాటు, మానసిక దృడత్వం కలుగుతాయని అన్నారు. గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. సోదర భావంతో కలిసిమెలసి ఆటలు ఆడాలని పేర్కొన్నారు. క్రీడలలో గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. మొదటి బహుమతి కాకి ఇందిరమ్మదశరథ, రెండవ బహుమతి డిల్లీ కృష్ణ, టీమ్ స్పాన్సన్లుగా గొర్రెంకల రామకృష్ణ, సేవలాల్ అధ్యక్షులు రఘురామ్ రాథోడ్, సుజన్‌రెడ్డి, అనెమోని సుధాకర్, సదానంద్ స్వామి, డిల్లీ రమేష్, డిల్లీ పరమేష్, ఆర్గనైజర్స్ డిల్లీ శివ, శ్రీకాంత్ , ఏ.శివ, బాను, సుధాకర్, శివకృష్ణ, యువకులు పాల్గొన్నారు.

# వైభవంగా గోదాదేవి రంగనాయకస్వామి కళ్యాణోత్సవం

## కళ్యాణోత్సవానికి హాజరై స్వామివారికి పూజలు నిర్వహించిన సర్పంచ్ లక్ష్మిర్సింహ్మారెడ్డి, ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఆలయకమిటి చైర్మన్ ఆంజనేయులు, భక్తులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 13): కడ్తాల్ మండల కేంద్రంలోని లక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయంలో శనివారం గోదాదేవి రంగనాయకస్వామి తిరు కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేదపండితులు తిరునగరి భాను ప్రసాదాచార్యులు, పేరంబుదూరు లక్ష్మణా చార్యుల వేదమంత్రోచ్ఛరణల మధ్య జరిపించిన స్వామివారి కళ్యాణానికి గ్రామ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆలయకమిటి చైర్మన్ ఆంజనేయులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం జరిపించిన కళ్యాణానికి గ్రామానికి చెందిన గూడూరు శారదా భాస్కర్ రెడ్డి, కాసోజు మాధావిరమేష్ దంపంతులు పుస్తె మెట్టెలు, అదేవిధంగా పట్టు వస్త్రాలను బాచిరెడ్డి మంజులా నరేందర్‌రెడ్డిలు బహుకరించారు. అదే విధంగా కంటేకార్ రాజేశ్వరి రాఘువేందర్ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశక అర్చకులు రఘురామ్, వేణుగోపాల్, శ్రీధర్,శ్రీమన్నారాయణ, నర్సింహ్మమూర్తి, వెంకటేష్‌లతో పాటు స్థానిక నాయకులు, భక్తులు వెంకట్‌రెడ్డి, సత్యం, మల్లేష్, యాదయ్యగౌడ్, వెంకటేష్, అంజయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో ప్రతి ఇంటా సిరుల పంట

**- గూడూరు ఉప సర్పంచ్ దయానంద్ గుప్త**



కొత్తూరు, మేజర్‌న్యూస్(జనవరి 13): ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గడిచిన తొమ్మిదిన్నరేండ్లు ప్రజలంతా పాలకుల నియంత విధానాలతో విసుగుచెంది ఆందోళనలో మగ్గారని కొత్తూర్ మండలం గూడూరు ఉపసర్పంచ్ దయానంద్‌గుప్త ఆరోపించారు. నేడు అన్నివర్గాల ఆధరాభిమానాలతో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో సమస్యలు వైదొలిగి ప్రతి ఇంటా సిరుల పంటలు కురువాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గూడూరు గ్రామంలో శనివారం దయానంద్ గుప్త మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అహర్నిషలు కృషిచేస్తారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల అభ్యున్నతిని కాంక్షించి సంక్షేమ, అభివృద్ధి పధకాలు పకడ్బందీగా అమలుచేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజలంతా ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతిని జరుపుకోవాలి

**- కొత్తూర్ మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు వడ్డే మహేష్**



కొత్తూరు, మేజర్‌న్యూస్(జనవరి 13): సంక్రాంతి పండుగను ప్రజలంతా కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి జరుపుకోవాలని కొత్తూర్ మండల బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు వడ్డే మహేష్ కోరారు. తెలంగాణలో గత ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి వందలాది సంక్షేమ పథకాలు అమలుచేయడంతో అన్నదాతల కుటుంబాలు మొదలు ప్రజలంతా ఆనందోత్సాహాల మధ్య పండుగలను జరుపుకునేవారని ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మండల కేంద్రంలో శనివారం మహేస్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మండల ప్రజలందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు చెప్పారు.

# రోడ్డు ప్రమాదంలో గ్రామపంచాయతీ కార్మికురాలు మృతి

**-గ్రామపంచాయతీ కార్మికురాలికి తక్షణమే ప్రమాద బీమా ఎక్స్ గ్రేషియా 10 లక్షలు చెల్లించాలని డిమాండ్ -సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పెండ్యాల బ్రహ్మయ్య డిమాండ్**



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 13) : మండల పరిధిలో గడ్డ మల్లయ్య గూడ గ్రామానికి చెందిన భూమగళ్ల భారతమ్మ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు రోడ్డు ప్రమాదంలో మృాఎతి చెందినట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పెండ్యాల బ్రహ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం అనంతరం ఆయన మాట్లాడుతూ మృాఎతి చెందిన గ్రామపంచాయతీ కార్మికురాలు భారతమ్మకి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 10 లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిఐటియు ఆమె కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

# యువకుడు అదృశ్యాం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి13) :యువకుడు అదృశ్యమైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మహేశ్వరం మండలం సర్దార్ నగర్ గ్రామానికి చెందిన గుట్టకాడి జంగమ్మకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆమె తన కుమారుడు జి రాకేష్ వయసు 17 సంవత్సరాలు విద్యార్థి. అతను ఎటువంటి పని చేయకుండా ఇంట్లో ఉండడం వల్ల అతన్ని మందలించింది జంగమ్మ. తర్వాత 12వ తారీకు రెండు గంటల సమయంలో ఆమె కొడుకు మెకానిక్ పని నేర్చుకునేందుకు వెళ్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయాడు.రాకేష్ కు జంగమ్మ ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో, అతని గురించి చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువుల వద్ద వెతికిన ఫలితం లేకపోయింది. కాబట్టి తగు చర్యలు తీసుకోవాలని పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది జంగమ్మ. ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు.

# దొంగ ఎంకెపల్లి గ్రామంలో ఘనంగా అయోధ్య రాముడి అక్షంతలు పంపిణి



అక్షింతలను వితరణ చేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 13): ఈ నెల 22న అయోధ్య రామ మందిరం గుడి ప్రారంభోత్సవ సందర్భంగా దోమ మండలం దొంగ ఎంకేపల్లి గ్రామం శ్రీ సంజీవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భజన భక్తులతో రామ రామ జయ జయ జయ రామ స్మరిస్తూ గ్రామంలో అక్షంతలు గడపగడపకు వితరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... అయోధ్యలో 22వ తేదీన రాముల వారి విగ్రహాన్ని ప్రతిష్టాపిస్తున్నారని ఆరోజున ప్రతి ఒక్కరూ ఇంటి ముందు దీపాలు వెలిగించి అక్షంతలు తలపై పెద్ద వాళ్లతోటి ఆశీర్వాదం తీసుకోవాలన్నారు. అదేవిధంగా శుభకార్యాలకు అక్షంతలు వాడుకోవాలి గ్రామ పెద్దలు అన్నారు. ఈ కార్యక్రమంలో దోమ మండల బిజెపిపార్టీ అధ్యక్షులు శేరి రాంరెడ్డి, దమ్మి బుచ్చన్న, శేరి కిష్టారెడ్డి, సాయి రెడ్డి, కమ్మరి మల్లేష్, అంజనేయులు, నాగేంద్రం పుట్టి మల్లేష్, జిల్లాల మహేందర్ రెడ్డి,ఎన్నెపల్లి ఆనంద్ రెడ్డి, దమ్మి యాదయ్య, దమ్మి నర్సింలు, శ్రీనివాస్, పిల్లి సాయిబాబా, ఎన్నెపల్లి రాఘవేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తలారి వెంకటేష్, జిల్లాల పులిందర్ రెడ్డి, దమ్మి రమేష్, మాధవ రెడ్డి, కోవూరి చంద్రయ్య, సత్యనారాయణ, చారి, మాధవరెడ్డి, సతీష్, మహిపాల్ రెడ్డి, విశ్వరూపం,గ్రామస్తులు గ్రామస్తులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

### యువత మానసికంగా, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలంటే

## వివేకానంద స్ఫూర్తి అవసరం



ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మూడవ వార్డు కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 13):ఆపదలో, కష్టకాల సమయంలో నేటి యువత వాటిని ధైర్యంగా ఎదుర్కొని గొప్పగా జీవించేందుకు వివేకానంద సూక్తులు మార్గదర్శకాలుగా నిలుస్తాయని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మూడవ వార్డు కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద 161 జయంతి సందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్ సి నగర్ చందుపట్లగుడ చౌరస్తాలోని వివేకానంద విగ్రహానికి సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై శేఖర్, ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సంగీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ యువత మానసికంగా, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలంటే వివేకానంద స్ఫూర్తి అవసరమన్నారు. ప్రపంచ దేశాలు కూడా స్వామి వివేకానంద బోధనల పట్ల ఆకర్షితులయ్యారని అన్నారు. స్వామి వివేకానంద అంటే పేరు కాదని, ఈ దేశ ఆధ్యాత్మికత, యువతలోని ఆత్మస్థైర్యాన్ని వెలిగే తీసే ఒక మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మల్లేష్, నరేష్, రవీందర్, నాయకులు కొంతం అంజిరెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగుల సంఘం నూతన డైరీని ఆవిష్కరించిన కౌన్సిలర్ అర్ధ. సుధాకర్ రెడ్డి



డైరీని ఆవిష్కరిస్తున్న దృశ్యం.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 13): వికారాబాద్ జిల్లా టిఎస్ఆర్టిసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తరపున జిల్లా ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 2024 సంవత్సర నూతన డైరీ నీ ఆవిష్కరించారు. అనంతరం జిల్లాలోని విశ్రాంత ఉద్యోగుల సమావేశాలు సభలు నిర్వహించుకునేందుకు విలువగా స్థలము మరియు భవన నిర్మాణం కోసం సహకరించాలని వినతిపత్రం అందించారు. సుధాకర్ రెడ్డి స్పందిస్తూ తమ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించి తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిటైర్డ్ ఉద్యోగ సంఘం అధ్యక్షులు ఓ. సాయన్న, సెక్రటరీ అబ్దుల్ జబ్బార్, ఎండీ. సిద్ధిక్, మన్నన్, రహీం, అనీఫ్ మరియు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చౌదర్‌పల్లిలో కబడ్డీ మండల స్థాయి పోటీలు



మండల స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 13): బొంరాస్‌పేట్ మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను శనివారం నిర్వహించారు. జై హనుమాన్, శివాజీ, విజయ్‌నగర్ కాలనీ, శ్రీసాయి యూత్, నాందర్‌పూర్, మేడిచెట్టు తండా, సిత్యానాయక్ తండా, బురాన్‌పూర్, బురాన్‌పూర్ తండా, సాగారం, మైలారం, తుంకిమెట్ల గ్రామాలకు చెందిన మొత్తం 12 జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. పోటీల్లో మొదటి బహుమతిని బురాన్‌పూర్ తండా జట్టు గెలుపొందగా, ద్వితీయ బహుమతిని నాందర్‌పూర్ జట్టు గెలుపొందాయి. మొదటి బహుమతిగా రూ. 8వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 4వేలు నిర్వాహకులు అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తుంకిమెట్లలో క్రికెట్ టోర్నమెంట్

### పోటీలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (డిసెంబరు 13): బొంరాస్‌పేట్ మండలంలోని తుంకిమెట్ల గ్రామంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి ప్రారంభించారు. పోటీలు బోట్లవనితండా సర్పంచ్ మేఘ్యానాయక్, మాజీ వైస్ ఎంపీపీ దేశ్యనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసికొల్లాసంతో పాటు శారీరక ధారుఢ్యానికి ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. మొదటి బహుమతిగా రూ. 22,222, ద్వితీయ బహుమతి రూ. 11,111 అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి. శంకర్, కాంగ్రెస్ నాయకులు బాల్‌రాజ్ గౌడ్, మల్లికార్జున్, మోహన్‌రెడ్డి, వెంకట్రాములు, శంకర్, మల్లికార్జున్, మోహన్‌రెడ్డి, ఎండీ. హనీఫ్, ఎండీ. నుమాన్ తదితరులు పాల్గొన్నారు.

## పోచారం మున్సిపల్ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

**– కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 13) : పోచారం మున్సిపల్ పరిధిలోని ప్రజలు సంక్రాంతి పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పోచారం మున్సిపల్ ప్రాంతంలోని ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. గాలిపటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ, పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## పోచారం మున్సిపల్ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**– బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి**



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 13) : పోచారం మున్సిపాలిటీ ప్రజలందరికి భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు అని బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి తెలిపారు. భోగభాగ్యాలనిచ్చే భోగి, సరదాలు పంచే సంక్రాంతి వేడుకలను అందరూ సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. గాలిపటాలు ఎగుర వేసే విషయంలో పిల్లలు జాగ్రత్తగా ఉండాలని సురేందర్ రెడ్డి కోరారు.

## పోచారం మున్సిపల్ ప్రజలకు బోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**– మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 13) : పోచారం మున్సిపాలిటీ ప్రజలందరికి భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు అని మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు సంక్రాంతి పండగను ఆనందోత్సహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతిని తీసుకురావడంతో పాటు, పోచారం మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో పయనించాలని ఆయన ఆకాంక్షించారు. గాలిపటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ, పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని చైర్మన్ కొండల్ రెడ్డి కోరారు.

## లింగన్ పల్లి గ్రామంలో ఇంటింటికి అయోధ్య శ్రీరామచంద్రుడి అక్షింతలు



అక్షింతలను అందజేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 13): దోమ మండల పరిధిలోని లింగన్ పల్లి గ్రామంలో శనివారం అయోధ్య శ్రీరామచంద్రుడి పూజిత అక్షింతలను లింగన్ పల్లి గ్రామంలో యువకులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుగా వెళ్లి జైశ్రీరామ్‌అని శ్రీరామ స్మరణతో యువకులు ఇంటింటికి తిరిగి అక్షింతలను పంపిణీ చేశారు. ఈనెల 22వ తేదీన జరగబోయే రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఇంట్లో దీపాలు వెలిగించి, అక్షింతలను దేవుని వద్ద ఉంచి, కుటుంబ సభ్యులపై చల్లాలని లింగన్ పల్లి యువకులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పిట్ల రవి, శ్రీనివాస్(టీచర్), నాగని శ్రీనివాస్, నాగని మహిపాల్, బల్ల దస్తయ్య, అంజి, రాము, రాజు, జైపాల్, యాదయ్య, బల్ల శ్రీనివాస్, గ్రామ పెద్దలు భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బంజరు దొడ్డి భూమిని సైతం వదలని అక్రమార్కులు

- గ్రామ ప్రజలే వారధులు కావాలి
- ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని... గ్రామ కార్యదర్శి గంగన్న



కబ్జా యత్నానికి నిర్మాణం చేస్తున్న బంజరు దొడ్డి స్థలం ఇదే...

కీసర, క్రైం మేజర్ న్యూస్(జనవరి,13):ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పాలకులు గానీ పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని కీసర గ్రామస్తులు పేర్కొన్నారు. కీసరలో ప్రభుత్వ పాఠశాల వెనుక బంజరు దొడ్డి భూమి ఉన్నది, అట్టి భూమి పూర్వం గ్రామాల్లోని రైతుల పొలాల్లో తప్పిదారి ఎవరివైనా పశువులు పంట పొలాలను నాశనం చేస్తే, గ్రామాల్లోకి వివిధ ప్రాంతాల నుంచి గుర్తుతెలియని పశువులు ఏవైనా చొరబడితే వాటిని పట్టుకొని రైతులు ఈ బంజరు భూమిలో ఉన్న దొడ్డిలో నిర్బంధించి,పాలన యంత్రానికి అప్ప చెప్పేవారు. అట్టి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ పాలకుడు, అధికారులు జరిమానా వేసి,మళ్ళీ ఇలాంటి తప్పు చేయకూడదు అని హెచ్చరించి వదిలిపెట్టేవారు. కాలక్రమేనా అట్టి భూమిలో ఉన్న ప్రహరీ గోడ శిథిలావస్థకు చేరుకొని,ఆ స్థలం కూలిపోగా,ఇటీవల ఖాళీగా ఉన్నదని అట్టి భూమిని కొందరు అక్రమార్కులు – పాలనయంత్రాంగం అధికారులను లంచం ఎరచూపి మచ్చిక చేసుకొని అక్రమార్కులు నియమాలకు విరుద్ధంగా అట్టి భూమి నీ కబ్జా చేసేందుకు పన్నాగం పన్నారని విమర్శలొస్తున్నాయి. దీన్ని పసికట్టిన గ్రామస్తులు ఎన్నిసార్లు గ్రామ కార్యదర్శి గంగన్నకు, రెవెన్యూ అధికారులకు, పాలకులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. దీని వెనుకాల సుమారు అరకోటికి పైగా ముడుపులు ముట్టాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. మరి ఈ ముడుపులలో పాలకుల వాటా ఎంతనో..? కార్యదర్శి వాట ఎంతనో..? అధికారుల వాటా ఎంత ఉందో ఈ అక్రమాన్ని చూస్తే అర్థమవుతుంది. అట్టి భూమిని కాచేసేందుకు ప్రణాళికలో భాగంగా.. ఆ భూమిని చీల్చి మధ్యలో సైతం ఓ కాలనీకి రోడ్డు సైతం వేశారు, ఇల్లు ఉన్నచోట రోడ్డు వేయండి బాబు అని



మొరపెట్టుకున్న వేయని పాలకులు, అధికారులు, ఖాళీగా ఉన్న బంజర భూమిలో మాత్రం రోడ్డు సైతం వేశారు. వేసిన పన్నాగంలో భాగంగా ఇంత జరుగుతున్నా ఎన్నిసార్ల ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం.

**గ్రామ ప్రజలే వారధులు కావాలి :**

చూడండి గ్రామ ప్రజలారా మీ ఆస్తులని మీరే రక్షించుకోండి మీరు మీ నాన్నలని, తాతలనీ ప్రభుత్వ పాఠశాల వెనుక ఉన్నటువంటి భూమి గురించి అడిగితే ఇట్టే చెబుతారు. ఇలాంటి ఘోరాతి ఘోరమైన అక్రమాలకు నిలయమైన ఈ కీసర గ్రామపంచాయతీ, దాని పరిధిలో ఉన్న భూములను రక్షించుకునే బాధ్యత గ్రామంలోని ప్రతి పౌరుడికి ఉన్నదన్న సంగతి మర్చిపోకూడదు,ఆ స్తులను కాపాడుకోవడానికి మీరే వారధులు కావాలి. ఇది మన రేపటి తరాలకు పనికి వచ్చే ఆస్తులు, ప్రజా అవసరాలకు వివిధ అంశాలలో ఉపయోగించుకుని ఏర్పాటు చేసుకునే వైవిధ్యం కల మంచి వేదిక అవుతది అని మర్చిపోకూడదు. కీసర గ్రామ మధ్యలో ఉన్న స్థలం ఈరోజు మార్కెట్ విలువ ప్రకారం గజానికి 30 వేలకు పైచిలుకు ఉన్నది అలాంటి భూమిని కాజేసేందుకు కుయుక్తులు పన్నుతున్న ఈ అక్రమార్కుల భరతం పట్టేందుకు సిద్ధం కావాలని ప్రజలను, జిల్లా ఉన్నతాధికారులను సైతం విజ్ఞులు కోరుచున్నారు. ఆలోచించండి భూమిని కాపాడుకోండి.

# క్రీడలు స్నేహాభావాన్ని పెంపొందిస్తాయి

- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్
- నోములలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటు ప్రారంభం



క్రికెట్ టోర్నమెంటును ప్రారంభిస్తున్న డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 13) : క్రీడలు యువతలో స్నేహాభావాన్ని పెంపొదిస్తాయని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ అన్నారు. శనివారం మండలంలోని నోముల గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడాపోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎప్పుడూ ఉద్యమాలు, పోరాటాలే కాకుండా యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యాన్ని వెలికితీసేందుకు, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు ఈ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సేవా కార్యక్రమాలు చేయడంలో కూడా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాల్‌రాజ్, సీపీఎం మండల కమిటీ సభ్యులు ఎండీ ఫయాస్ పాష, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జగన్, మాజీ కార్యదర్శి సిలివేరు రాజు, గ్రామస్థులు తిరుమల్ రెడ్డి, పాశం వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, రాజు, డివైఎఫ్ఐ గ్రామ బాధ్యులు మహేందర్, కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

### తాండూరులో 1లక్ష 11వేలు విలువగల

# చైన మంజా స్వాధీనం

★ తాండూరు టౌన్ సిఐ రాజేందర్ రెడ్డి వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 13)ః తాండూరు పట్టణములో శనివారం నాడు అక్రమంగా అమ్మకాలు జరుపుతున్న చైనా మంజాను పోలీస్ లు స్వాధీనం చేసుకొని ఒక్క వ్యక్తిని అరెస్ట్ చేశారు ఒక్క వ్యాపారి అక్రమంగా చైనా మాంజను అమ్ముతుండగా షాప్‌పై దాడి చేసి పట్టుకున్నట్లు సిఐ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు ఈ చైనా మాంజ ఒక్క లక్ష 11 వేల రూపాయల విలువ కలిగి ఉంటుంది అని అన్నారు జిల్లా ఎస్ పి కోటి రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ తొ పాటు స్థానిక పోలీస్‌ల అధ్వర్యంలో దాడి చేచి పట్టుకున్నట్లు సిఐ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలోనే ప్రజలకు సుస్థిర పాలన

- దేశప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకే నేటి నుండి మార్చి 20వరకు రాహుల్‌గాంధీ భారత్‌జోడో న్యాయ్ యాత్ర
- రాష్ట్ర ప్రజలకిచ్చిన 6 గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్భందీగా అమలుచేస్తుంది
- దివంగత సూధిని జైపాల్‌రెడ్డి జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం : మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 13): కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే దేశంలో, రాష్ట్రంలో ప్రజలకు సుస్థిర పాలన అందుతుందని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. గడిచిన తొమ్మిదిన్నరేండ్ల కాలంగా కేంద్రంలో, రాష్ట్రంలో పాలకుల అసమర్ధ విధానాలతో అన్నివర్గాల ప్రజలు ఆందోళనతో మగ్గారని, దేశ ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు ఆలిండియా కాంగ్రెస్ కమిటి నేత రాహుల్‌గాంధీ గతంలో దక్షిణ భారతం నుండి ఉత్తరాది వరకు భారత్ జోడోయాత్ర నిర్వహించగా నేటి నుండి మార్చి 20 వరకు ఈశాన్య భారతం నుండి పశ్చిమభారతాన్ని కలుపుతూ భారత్‌జోడో న్యాయ్ యాత్ర చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలో ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత ఈశాన్యంలో ఉన్న మణిపూర్ ఇంఫాల్‌లో భారత్‌జోడో న్యాయ్ యాత్రను ప్రారంభించి 66రోజుల పాటు 6713 కిలోమీటర్లు సుదీర్ఘయాత్రను చేపట్టి పశ్చిమ భారతంలోని ముంబాయిలో ముగించడం జరుగుతుందని తెలిపారు. దేశప్రజలకు సామాజిక, ఆర్ధిక న్యాయ సాధనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్‌యాత్రకు శ్రీకారం చుట్టడం జరిగిందని భట్టు కిషన్‌రెడ్డి వివరించారు. తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన 6 గ్యారెంటీలను పకడ్భందీగా అమలుచేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కీలకభూమిక పోశించి, విలువలతో కూడిన రాజకీయాలు సల్పిన దివంగత కేంద్ర మాజీ మంత్రి సూధిని జైపాల్‌రెడ్డి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించతలపెట్టడం హర్షణీయమన్నారు. పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ శ్రేణులతో పాటు అన్నివర్గాల ప్రజలు, సూధిని అభిమానులు స్వాగతిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్‌రెడ్డి వివరించారు.



# అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ



ఉడిమేశ్వరంలో ఆంజనేయస్వామి ఆలయంలో
శ్రీరాముడి అక్షింతలకు పూజలు నిర్వహిస్తున్న గ్రామస్థులు

కొడంగల్‌రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 13): కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను గ్రామస్థులు ఇంటింటికి పంపిణీ చేశారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరాముడి అక్షింతల కలశాన్ని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 22న అయోధ్యలో జరిగే శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఆ రోజు ప్రతీ ఇంట్లో దీపాలు వెలిగించి, అక్షింతలను తలపై చల్లుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శ్రీనివాస్, జనార్ధన్, శ్రీను, మధు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంగళపల్లిలో మంచినీటి పైప్ లైన్ పనులు ప్రారంభం

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 13 )

అమనగల్లు మండలంలోని మంగళపల్లి గ్రామపంచాయతీలో ఎంపీటీసీ నిధుల ద్వారా చేపడుతున్న పైప్ లైన్ నిర్మాణ పనులను అమనగల్లు మండల వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి, స్థానిక సర్పంచ్ నర్సింహారెడ్డితో కలిసి శనివారం ప్రారంభించారు, గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వైకుంఠధామంలో నీటి వసతి కొరకై ఎంపీటీసీ నిధుల నుంచి జక్కు అనంత రెడ్డి రూ. 1 లక్ష. 75 వేలను వేచించి పనులను ప్రారంభించినట్లు వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయి కుమార్, మాజీ ఎంపీటీసీ జంగయ్య, నాయకులు సురేందర్ రెడ్డి, అంతయ్య, కొండల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

